రావాడలో 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ'

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో రావాడ గ్రామంలో భోగాపురం టిడిపి మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు పాల్గొన్నారు. రావాడ గ్రామంలో టిడిపి నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ 'మన రాష్ట్రానికి ఇదేమి కర్మ' అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలో తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్న తీరును ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్నారని, ఉద్యోగులను, వ్యాపారాలను, కార్మికులను వైసిపి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మళ్ళీ ఆంధ్ర రాష్ట్రంలో అందరు ఆనందంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపిపి స్కూల్ ను ఎంఈఓ త్రినాధ్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం అర్.గదబవలస ఎంపిపి స్కూల్ ను ఎంఈఓ జే.త్రినాధ్ పరిశీలించారు. జగనన్న గోరుముద్ద ఇంప్లిమెంటేషన్ ప్రాసెస్‌ను, ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. కంప్లైంట్ బాక్స్, టోల్‌ఫ్రీ నెంబర్, ఎస్ఎంఎఫ్ ఎస్టిమేషన్ ప్రాసెస్ ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు: ఎంపీపీ

విశాలాంధ్ర-డెంకాడ: రైతులంతా దళారులను ఆశ్రయించకుండా నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి మద్దతు పొందాలని రైతులకు సూచించారు. శుక్రవారం డెంకాడ మండలము చొల్లంగి పేట సచివాలయంలో లోని రైతు భరోసా కేంద్రం వ్యవసాయ అధికారి పి నిర్మల అధ్యక్షతన రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మిన 21 రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమ అవుతుం దన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు రొంగలి కనక సింహాచలం వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు గ్రామ సర్పంచ్ కోరాడ కనకరాజు డి కొల్లం సర్పంచ్ శివకృష్ణ వ్యవసాయ సలహా మండలి సభ్యులు పతివాడ సత్యనారాయణ రామాలయ బోర్డు సభ్యులు దాట్ల సత్యనారాయణ రాజు బుచ్చిబాబు టీ శ్రీనివాసరావు వ్యవసాయ అధికారి పి నిర్మల రైతులు పాల్గొన్నారు.

తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఫుడ్ పాయిజనింగ్ తో అస్వస్థతకు గురైన తాటిపూడి గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను శృంగవరపుకోట ప్రాంతీయ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. రాత్రి తిన్న ఆహారంతో కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థునిల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యశేఖర్ ద్వారా మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

అభివృద్ధికి గ్రామస్థాయి ప్రణాళికలు : కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: గ్రామస్థాయి అభివృద్ధి ప్రణాళికల్లో, ప్రజల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఎ.సూర్య కుమారి సూచించారు. దీనికి ప్రజాప్రతినిధు లంతా సహకరించాలని కోరారు. ఏ ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం కావాలన్నా, ప్రజాప్రతినిధుల సహకారం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్తు స్థాయి అభివృద్ధి ప్రణాళికల తయారీపై, జెడ్‌పిటిసిలకు, ఎంపిపిలకు, అధికారులకు స్థానిక జెడ్‌పి సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రణాళికల తయారీ చాలా ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. దీనిని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులంతా మనసుపెట్టి కృషి చేయాలని కోరారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్థానిక ప్రభుత్వాలు తమ ప్రజల అభివృద్ధికి తామే అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకొనేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని చెప్పారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, గ్రామాభి వృద్ధి ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడం ద్వారా గ్రామ స్వరూపాలను మార్చవచ్చని అన్నారు. ఈ శిక్షణలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, బొబ్బిలి ఎంఎల్ఏ శంబంగి వెంకట చినప్పలనాయుడు, జెడ్‌పి వైస్ ఛైర్మన్లు మరిశర్ల బాపూజీనాయుడు, కె.సింహాచలం, సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, రెండు జిల్లాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శుక్రవారం నగరంలోని రింగ్రోడ్డు పువ్వాడ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భారతి బోటిక్యు గార్మెంట్ షోరూము ను ఈమె చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రధమ కొనుగోలుదారులు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల మనోభావాలకు అనుగుణంగా సరికొత్త డిజైన్లతో, నాణ్యమైన వస్త్రాలను, అందుబాటు ధరలో మహిళలకు అందించా లన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు రుణమాఫీ కింద వైయస్సార్ ఆసరా పేరిట నాలుగు విడతల్లో నిధులు విడుదల చేసి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి ఎంతైనా అభినందనీయమన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా కూడా రాణించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముంతంజలో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించేందుకు వివిధ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆమె అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నగరానికి చెందిన వస్త్రాభిమానులు, ఖాతాదారులు విచ్చేసి నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరుచేయాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి రమణ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని తక్షణం మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఈనెల 5 న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలోని పట్టణ, మండల కేంద్రాల వద్ద జరుగు ఆందోళన కార్యక్రమం కు పట్టణాల్లో ఉన్న పేదలకు కేటాయించిన టిడ్కో గృహాలు సత్వరమే పూర్తి చేసి సకాలంలో అందజేయాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులను గుర్తించి గృహప్రవేశాలు చేపిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ హెచ్చరిస్తుందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలను నిరుపేదలకు కేటాయించిన జగనన్న కాలనీలు ఏవైతే ఉన్నాయో ప్రభుత్వం కేటాయించిన 1,80,000 రూపాయలు లబ్దిదారులకు ఏ మూలకు సరిపోక అప్పులపాలు అవ్వక తప్పదని ప్రభుత్వం గ్రహించి లబ్ధిదారులందరికీ రూ.5 లక్షలు కేటాయించి సత్వరమే పూర్తి చేసి పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న జరిగే ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రజలందరినీ విజ్ఞప్తి చేస్తున్నారు.

చెరకు రైతుల సమస్యల పై స్పందించండి : లోక్‌సత్తా

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జిల్లాలో భీమసింగి, బొబ్బిలి చక్కెర ఫ్యాక్టరీ పరిధిలో గల చెరకు రైతుల సమస్యల పై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర ఆశోక్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు.శుక్రవారం జేసీ సమావేశమై చెరకు రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ భీమసింగి చక్కెర ఫ్యాక్టరీ పరిధిలోని చెరకు రైతులకు 2022-2023 సంవత్సరానికి టన్ను ఒక్కింటికి 2680 రూపా యలు చెల్లింపు చేస్తామని, సంకిలి ప్యారి చక్కెర ఫ్యాక్టరీ యజమానులు మంత్రి బొత్స సత్యనారాయణ, కలెక్టర్, జేసీ సమక్షంలో ఒప్పందం చేసుకున్నారని, ఇప్పుడు మద్దతు ధరలో రైతుల నుండి తొమ్మిది రూపాయల యాభై పైసలు చెరకు లోడింగ్ చార్జీ పేరిట వసూళ్లు చేసి రైతులకు రూ 2670.50 రూపాయలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని, దీనిని లోక్‌సత్తా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. బొబ్బిలి ఎన్.సి.ఎస్. చక్కెర ఫ్యాక్టరీ పరిధిలోని చెరకును త్వరగా సంకిలి ఫ్యాక్టరీ కి తరలించే ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆశోక్ ని కోరుతూ వినతిపత్రం అందచేసామని తెలిపారు.

బాధితులకు అండగా సీపీఐ

జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల భోజరాజపురం గ్రామానికి చెందిన సారిపిల్లి చెల్లయ్య భోజరాజపురం రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబరు 32/2 లో రెవెన్యూ రికార్డుల్లో 5 ఎకరాల 24 సెంట్లు గ్రామకంఠంగా నమోదై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని స్థానిక విలేకరులకు తెలియజేశారు. గ్రామంలో చెల్లయ్యకు ఎట్లాంటి చర స్థిరఆస్తులు ఏమీ లేవని ఈ భూమి తప్పు చెల్లయ్య సాగుచేసిన భూమి పైన భూస్వామి అదే గ్రామానికి చెందిన భూస్వామి పెత్తందారులు అయినటువంటి రాపాక కృష్ణార్జున, రాపాక వరలక్ష్మి, పతివాడ తిరుపతి నాయుడు నాపైన నా కుటుంబ సభ్యుల పైన దౌర్జన్యం చేసి గుండాలను తీసుకొచ్చి కులం పేరుతో దూషించినా విషయాన్ని స్థానిక తహసిల్దార్ కు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ అతనికి న్యాయం జరగలేదు అన్నారు . భూస్వాములకు పెత్తందారులకు కొమ్ము కాసి పేదలను విస్మరిస్తే సిపిఐ చూస్తూ ఊరుకోబోమని తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి నష్టపోయిన చెల్లయ్యకు న్యాయం చేయాలని లేని పక్షాన బాధితుడు తరుపున సిపిఐ అండగా ఉండి తనకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని బాధితులకు న్యాయం చేయాలని అన్నారు కార్యక్రమంలో గోపి తదితరులు పాల్గొన్నారు

5న జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలపై ధర్నా

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకుకేటాయించిన జగనన్న కాలనీలోనూ, హడ్కో కాలనీలోను, హుదూద్ కాలనీలోనే మౌలిక సదుపాయాలను కల్పించాలనే డిమాండ్‌తో అన్ని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎస్‌కోట నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు తెలిపారు. రాష్ట్ర సిపిఐ సమితి ఆదేశాల మేరకు ఈనెల 5 నిరసన తెలియజేస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ స్థలా లను, ఇళ్లను మంజూరుచేసిన మౌలిక సదుపాయాలను కల్పించలేదని ఆరోపించారు. చాలా ప్రాంతాలలో ఇళ్ళను కూడా కేటాయించకపోవడంతో అద్దె ఇళ్ళల్లో ఆర్థికంగా ఇబ్బందిలు పడుతున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో లబ్ధిదారులు అందరూ పాల్గొనాలని కోరారు.

గ్రీన్ అంబాసిడర్ల బకాయి జీతాలు చెల్లించకపోతే కలెక్టరేట్ ముట్టడి : ఏఐటీయూసీ హెచ్చరిక

విశాలాంధ్ర-గుర్ల: గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకి 15 నెలల నుంచి వేతనాలు బకాయిలు ఉంటే కేవలం 3 నెలల జీతాలు మాత్రమే సర్పంచులు ఖాతాల్లో నుంచి వేయమని చెప్పడం చాలా దుర్మార్గమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం మధ్యాహ్నం గుర్ల మండలంలో ఒక తోటలో మండల అధ్యక్షుడు పోలు రాజు అధ్యక్షతన జరిగిన ఏ.పి.గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మండల స్థాయి సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ప్రసంగిస్తూ ఇటీవల కాలంలో కేంద్రం నుండి విడుదల అయిన 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధులను పంచాయితీలకి ఖర్చు చేయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచిత పథకాలకి దారి మళ్ళించడం అంటే కార్మికుల పొట్టలు కొట్టి మరొకరి పొట్టలు నింపడమే అవుతుందని విమర్శించారు. పంచాయతీల సొమ్మును వైసిపి ప్రభుత్వాన్ని నిలబెట్టుకోడానికి పథకాల పేరుతో ఓటర్లను కొనడమే అవుతుందని దుయ్యబట్టారు. ఎవరికి కేటాయించిన నిధులను వారి కోసం ఖర్చు చేయకుండా ఉచిత పథకాలు పంచేస్తే, పన్నుల రూపంలో వస్తున్న ప్రజాధనం ఎమౌతుందని ప్రశ్నించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్లకి 15 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే వాళ్ళ బ్రతుకులు ఎలా ఉన్నాయో అని కనీసం మానవత్వంతో ఆలోచించే పాలకులు, అధికారులు కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన జీతాలు సర్పంచుల ఖాతాల్లో నుంచి 3 నెలల జీతాలు చెల్లించమని ఒక నిర్లక్ష్య ప్రకటన చేయడం వలన సర్పంచులు అందరూ వాళ్ళ ఆస్తుల్లో వాటాలు ఇచ్చేస్తున్నట్లు బాధపడుతున్నారని విమర్శించారు. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకి రావాల్సిన మొత్తం బకాయిలు చెల్లించకపోతే విజయనగరం కలెక్టరేట్ ని ముట్టడి చేసి అక్కడే కార్మికుల ఆకలి కేకలు వినిపిస్తామని అశోక్ హెచ్చరించారు. యూనియన్ జిల్లా కన్వీనర్ పురం అప్పారావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం మొండిపట్టు విడనాడి సమస్యలు పరిష్కరించాలని లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అధ్యక్షుడు బొత్స పోలు రాజు, కార్యదర్శి దాసరి పూడయ్యా, గంగరాజు, రమణ, సూరప్పడు, కార్మికులు పాల్గున్నారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 28వ షోరూం ప్రారంభం

-ప్రారంభించిన మంత్రి బొత్స

-ఆకర్షణీయంగా సినీతారలు..

విశాలాంధ్ర-విజయనగరం: సంప్రదాయంను, అధునాతన వస్త్ర శైలిని ఇష్టపడే ఉత్తరాంధ్ర ప్రజల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ భారత్ దేశంలోనే ప్రముఖ వస్త్ర, బంగారు ఆభరణాల వ్యాపార సంస్థ గా పేరు గాంచిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 28వ షోరూం విజయనగరం పట్టణంలోని, పాలకొండ రోడ్డులో గల కమ్మవీధి కూడలిలో శుక్రవారం గ్రాండ్ ఓపెనింగ్ తో శుభారంభం చేసింది. రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి, స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామితో కలిసి విచ్చేసి షాపింగ్‌మాల్ ను ప్రారంభించారు. ప్రఖ్యాత సినీ తారలు రాశీకన్నా, పాయల్ రాజపుత్ విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, షోరూం ను కాంతివంతం చేసి ఆహూతులను అలరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పి చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు కేదారిశెట్టి సీతారామ్మూర్తి విశిష్ట అతిధులుగా విచ్చేశారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్లు సురేష్ సీర్ణ, అభినయ్, రాకేష్, కేశవ్ తమ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ భావి ప్రణాళికలను, సౌత్ ఇండియాలోని ముఖ్య పట్టణాల్లో తమ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను నెంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దే కార్యక్రమంను ప్రెస్ కి వివరించారు. ప్రస్తుత ఫెస్టివల్ సీజన్ లో ఉత్తరాంధ్ర ప్రజలు తప్పక సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను సందర్శించాలని ఆహ్వానించారు.

పార్వతీపురం మన్యం

కలెక్టర్లు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అధికంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాపై సమగ్ర అవగాహనకు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, పర్యటనలు దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మాతృ,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీవ్ర ఆరోగ్య పరిస్థితులు కలిగే అవకాశం ఉండే మహిళల పట్ల మరింత దృష్టి పెట్టాలన్నారు. సికిల్ సెల్ ఎనీమియా తదితర రోగాల పట్ల సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మేనరిక వివాహాలు తదితర అంశాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని ప్రజలకు తెలియజేసి జీవన విధానంలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవడం వలన అటువంటి రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఏ పీడీ పి.కిరణ్‌కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి కె. విజయ గౌరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ నిశాంత్‌కుమార్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాలకొండ నియోజకవర్గంలో తుమరాడ, వెలగవాడ గ్రామాలతో పాటు పాలకొండ పట్టణంలో శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. తుమరాడ గ్రామం వద్ద ధాన్యం కొనుగోలు పరిధిలోని కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు, అధికారులతో మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి ప్రతీ దాన్యం గింజ కొనుగోలు చేయాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీశారు. రైతులు మిల్లులకు ధాన్యం రవాణా చేస్తే వారికి నిర్దేశిత ధరలు చెల్లించడం జరుగుతుందని, గొనె సంచులు, కూలిలకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వెలగవాడ ఉప ఆరోగ్య కేంద్రంలో కుటుంబ వైద్య కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని, సకాలంలో వైద్యుసేవలు అందుతున్నాయా లేదా అని రోగులను అడిగితెలుసుకున్నారు. పెద్ద వ్యాదులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, అన్ని రక్త పరీక్షల నమూనాలు ముందుగా సేకరించి రోగులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వైద్యులకు సూచించారు. ఆయనతోపాటు స్థానిక సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

5వ తేదీ వరకు పరీక్ష ఫీజు గడువు పెంపు

విశాలాంధ్ర-బెలగాం: 2022-23వ సంవత్సరానికి సంబంధించి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఫీజు గడువును ఈ నెల 5వ తేదీవరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యస్.డి.వి. రమణ తెలిపారు. వచ్చే ఏడాది 5న జరుగనున్న పరీక్షల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని వివిధ కారణాల వలన పరీక్ష రుసుము చెల్లించని విద్యార్థులకు చివరి అవకాశంగా స్కూల్ లాగిన్ లోని ఎస్ బి ఐ కలెక్ట్ ట్యాబ్ ద్వారా ఈనెల 5లోగా పరీక్ష రుసుము చెల్లించ వచ్చన్నారు. ఓసి, బిసి విద్యార్థులకు రూ.100 లు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రూ.50 లు పరీక్ష రుసుం చెల్లించాలన్నారు. దరఖాస్తు ఫీజు చెల్లించని విద్యార్థులకు హాల్‌టికెట్ లు జారీచేయబడవని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పది బైక్‌ల దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్

విశాలాంధ్ర-సీతానగరం: రెండు జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన మరిపిగోవిందరావు అలియాస్ గౌతంను శుక్రవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు పార్వతీపురం మన్యంజిల్లా అదనపుఎస్పీ దిలీప్ కిరణ్ వెల్లడించారు.శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ నీలకంఠంతో కలిపి విలేకరుల సమావేశంను ఆయన నిర్వహించారు. అదుపులోకి తీసుకున్న గోవిందరావు పార్వతీపురం మండలంలోని పిన్నింటిరామినాయుడువలస గ్రామానికి చెందినవాడని చెప్పారు.ఇతను ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ప్రస్తుతం వెల్డింగ్ పనులు చేసుకుం టు చెడువ్యసనాలకు బానసయ్యాడన్నారు. గతంలో ఇతడు పార్వతీపురం టౌన్, విజయనగరం 1టౌన్, విజయనగరం 2టౌన్, సీతానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలో బంగారం, బైక్ దొంగతనాలకు పాల్పడి జైలుకి వెళ్లివచ్చినట్లు తెలిపారు. మరలా ఎల్విన్‌పేట, బొబ్బిలి, రాజాం, బాడంగి, పెదమానాపురం, సీతానగరం పోలీస్ స్టేషన్స్ పరిదిలలో మొత్తం 10 మోటర్ సైకిళ్లని (హీరో మోటార్ సైకిల్స్-7, సీడి డీలక్స్-1, యమహా-1, యునికార్న్-1 మోటార్ సైకిల్లు) దొంగతనంచేసాడని చెప్పారు. ఆయనపై ఆయా స్టేషన్లో కేసులున్నాయని చెప్పారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో సీతానగరం రైల్వేజంక్షన్ వద్ద వాహనాలను ఎస్ ఐ నీలకంఠం అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది చెకింగ్ చేస్తుండగా అతడు పట్టుబడినట్లుచెప్పారు. దర్యాప్తుజరిపి మరిపి గోవిందరావును అరెస్ట్ చేసి సంబంధిత రికార్డులతో కోర్టులో జ్యూడిషియల్ కస్టడీ నిమిత్తం హాజరు పరుస్తున్నామన్నారు. వివిధ కేసుల్లో వాహనాల దొంగగాఉన్న గోవిందరావును పట్టుకున్న సాలూరు సీఐ సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఐ నీలకంఠం, సిసిఎస్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులను అభినందించారు.

రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న జగన్ సర్కార్

టిడిపి నాయకులు భంజ్‌దేవ్, సంధ్యారాణి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: సీఎం జగన్ అసమర్థత,అవినీతి పాలనతో మభ్బి పెడుతూ ప్రజలను తీవ్రంగా మోసగిస్తున్నారని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.పి భంజ్ దేవ్, తెదేపా పోలీటి బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.శుక్రవారం సాలూరు పట్టణం టిడిపి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద నుంచి మెయిన్ రోడ్ మీదుగా ర్యాలీ చేపట్టారు. ఎన్టీ రామారావు విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు.అనంతరం ఆర్.పి.భంజ్‌దేవ్ మాట్లాడుతూ మూడున్నరేళ్ల వైకాపా పాలనలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు సవివరంగా చెప్పాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వ హించామన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలననుప్రతీ గడపకు వివరించాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ, నియోజక వర్గ ఇంఛార్జ్ గుమ్మడి. సంధ్యా రాణి మాట్లాడుతూ నియోజకవర్గం లో 50రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిం చనున్నామన్నారు. కార్యక్రమం సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్, పిన్నింటి ప్రసాద్‌బాబు, గుల్ల వేణు, చలుమూరి వెంకటరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, నాయకులు గెద్దఅన్నవరం, పప్పల కొనిసిచిన్ని, కరిబుగత భాస్కరరావు, చోడిపల్లి మాలతీ దొర, మంచాల.పారమ్మ తదితర్లు పాల్గొన్నారు.

అధికారులంతా ధాన్యంకొనుగోలు ప్రక్రియలో నిమగ్నం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అధికారులు ధాన్యం ప్రక్రియలో నిమగ్నమయ్యారు. కాశాపేట గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని, మిల్లును, రైతుల కల్లాలవద్ద ఉన్న ధాన్యం నిల్వలను ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి యస్. అవినాష్, ఈఓ పిఆర్డీ వర్మలు శుక్రవారం ఆకస్మికంగా పరిశీలన చేశారు. రైతులసమస్యలని, మిల్లర్ల సమస్యలను, సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు.ఈఏడాది రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యంకొనుగోలు చేసే ప్రక్రియ ప్రభుత్వము చేస్తున్న సంగతిని వివరించారు. ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై ఏఓ అవినాష్ వివరించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ మురళి,వ్యవసాయ సహాకుడు జగదీశ్, రైతులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో రైతుల నుంచి కోనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు ఏఓ చెప్పారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, జిల్లా రెవెన్యూవ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

అర్హులందరూ ఓటు హక్కును పొందాలి

విశాలాంధ్ర -సీతంపేట: స్థానిక డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి నవ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 18 సంవత్సరాలు వయస్సు గల యువతీ, యువకులందరూ ఓటు హక్కు తప్పనిసరిగా నమోదు చేసుకొని పొందాలని తెలిపారు. ఈనెల 3,4,5 తేదీల్లో ప్రత్యేక ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని సీతంపేట తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించబడును అని అర్హులైన వారు వారి 10వ తరగతి పాస్ అయినటువంటి సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫారం సిక్స్ నింపుకొని ఓటు హక్కును పొందాలని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహామూర్తి, ఎంపీడీవో గీతాంజలి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ జీవనజ్యోతి పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

ప్రతిభచూపిన విద్యార్థులు

విశాలాంధ్ర-భామిని: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కప్పు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ శివకుమార్ ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో పిడి శివరాం ప్రసాద్, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పుల్లేరు పొలి, పుల్లేరు పవన్ కుమార్ లు జాతీయస్థాయి ఫెన్సింగ్ వింగ్ క్రీడలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.వీరు ఈనెల 23న కాశ్మీర్ లో జరగనున్న పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

దుర్గమ్మ కి వెండి కాసులు హారం వితరణ

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం లో వెలసిన కోట దుర్గ అమ్మవారి కోవెల ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా కురుపాం కు చెందిన న్యాయవాది బరాటం చంద్రమౌళి వెండి కాసులహారం అమ్మవారికి సమర్పించారు. ఇప్పటికే పలువురు దాతలు తమకు తోచిన విరాళాలు సమర్పించండం ద్వారా కోట దుర్గ సర్వాంగ సుందరంగా దర్శనం ఇస్తున్నారు.

టిడిపి శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధంకావాలి

మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఎన్నికలకు మనమంతా సిద్ధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారప్ప రెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు పిలుపునిచ్చారు. శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పార్వతిపురం పాత బస్టాండ్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్వతిపురంం మండలంలోని ములగ పంచాయతీలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ల ప్రజల సమస్యయలను ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ మన రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గడ్డుకాలం పట్టుకుందన్నారు. జగన్ సిగ్గుమాలిన సీఎం అని, అటువంటివారిని గద్దె దింపాలని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారం తీసుకొచ్చేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అరాచకాలు, అకృత్యాలు ఎన్నో జరుగుతున్నాయని, వీటన్నింటినీ తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. మరలా టీడీపీకి పూర్వభయం వస్తుందని ఆ దిశగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ డి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు కోల వెంకట్రావు, కౌన్సిలర్లు గౌర్నాయుడు, వెంకట రమణమూర్తి, కోలా మధుసూదన్ రావు, అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, అరుకు పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉదయభాను, మండల పార్టీ బోన్నుదేవి చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ భాస్క రరావు, మాజీ కౌన్సిలర్ మంచిపల్లి సత్యనారాయణ, అరక్కు పార్లమెంటరీ తెలుగు యువత ప్రతినిధి ఉపాధ్యక్షులు ప్రదీప్, రవి శంకర్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామ్మూర్తి, పట్టణ తెలుగ్ను యువత అధ్యక్షులు పాలకొండ రాజశేఖర్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కార్తీక్, చందక దేశాలు, వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయ్ రావు, గంగాపురం టిడిపి నాయకుల్లు టి ప్రసాద్ , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను భోగాపురం మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఎంపీపీ ప్రత్యేక సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి సవరవిల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసారు. వైయస్ఆర్ క్రాంతిపథం పథకం క్రింద 50 యూనిట్లు పెరటి కోళ్ల పంపిణీ చేశామని, ఒక యూనిట్కు 11 కోళ్ళు ఉంటాయి అందులో 3 పుంజులు, 8 పెట్టలు, 30 కేజీలు మేత, అవసరమైన మందులు అందిస్తున్నామని, ఒక యూనిట్ ధర 4000 గా నిర్ణయించారని మండలంలో మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల యూనిట్లు కావాలంటే ముందుగా స్థానిక వి ఒ ఎ లకు గాని, మండల వెలుగు కార్యాలయంలో గాని 4 వేలు చెల్లించాలని వెలుగు ఏపీఎం రమణ తెలుపుతూ వీటి ద్వారా కోడి గుడ్లతో పాటు మాంసం ఉత్పత్తి చేసి ఆర్థిక జీవనోపాధిని ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సవరవిల్లి సర్పంచ్ ఉప్పాడ విజయ భాస్కర రెడ్డి,ఎం పి టి సి తాతయ్యలు, ఎ సి రాజ్ కుమార్ మండల సిబ్బంది ఇతర పెద్దలు పాల్గొన్నారు.

టిబి పేషంట్లకి బలవర్ధక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-డెంకాడ: ప్రధానమంత్రి టీవీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం డెంకాడ పంచాయతీలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెంకాడ పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనకసింహాచలం పాల్గొన్నారు. ఈ రొంగలి సత్యవతి సర్వీస్ సొసైటీ ద్వారా నెలకు సరిపడా పౌష్టికాహారాన్ని ట్రస్ట్ చైర్మన్ వాళ్ల తనయుడు చంద్రశేఖర్ చేతుల మీదగా అందించడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ కనక సింహాచలం మాట్లాడుతూ క్షయ రోగులకు ప్రభుత్వం అందించే మందులతో పాటు మంచి పోషకాహారం అందించినట్లయితే ఈ వ్యాధిని నయం చేయొచ్చని అన్నారు. దానికి ట్రస్టు ద్వారా సహాయంగా క్షయ రోగులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పీహెచ్ డాక్టర్ పావని , డెంకాడ ఉప సర్పంచ్ ఆదినారాయణ , ఎక్స్ఏఎంసి డైరెక్టర్ గోపాలకృష్ణ, ఎక్స్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగభూషన్‌రావు, పి శ్రీనివాసరావు, సూరిబాబు, సత్యారావు, మెడికల్ సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయంలో చోరీ

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న సచివాలయంలో గురువారం అర్ధరాత్రి కంప్యూటర్ చోరీ జరిగింది. గురువారం అర్ధరాత్రి దుండగులు సచివాలయంలో ఉన్నరెండు కంప్యూటర్లలో డిజిటల్ అసిస్టెంట్ వాడుతున్న కంప్యూటర్ ను చోరీ చేసినట్లు గుర్తించి సంబంధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై భోగాపురం ఎస్సై కృష్ణమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంకు సమాచారమందించగా క్లూస్ టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించే పనిలో ఉండగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస గ్రామంలో గల మరిడీ మాంబ ఆలయం వద్ద అయ్యప్ప మాలధారణ భక్తులకు 30రోజులు నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు గురు స్వామి కంచిపాటి వేణు తెలిపారు. 16వేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినట్లు తెలిపారు. టిడిపి నాయకులు బొబ్బిలి అప్పారావు, గొరపల్లి రాము అన్నదానానికి నిత్యావసర వస్తువులు అంద చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కోళ్ల వెంకట రమణ, ప్రసాద్, డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, మురుకూరి సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ అన్నారు శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు రెడ్డి పావని అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాధవ్ మాట్లాడుతూ రానున్న ఉత్తరాంధ్ర పట్టబదులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలను తెలియ పరిచారు.అదేవిధంగా డిసెంబర్ 11,12,13 తేదీలలో జరగబోయే విస్తారక్ యోజన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం అధ్యక్షురాలు రెడ్డి పావని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం చేసి బూత్ స్థాయి కమిటీలను వేరయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు తడి వేణుగోపాల్ కార్యకర్తలకు దశ , దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజేష్, ఉత్తరావల్లి మోహన్ రావు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-భోగాపురం: గ్రామంలో పెద హరిజన వీధిలో మండల పరిషత్ పాఠశాల ఆవరణలోఉన్న భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం 03 డిసెంబరు 2022 న నిర్వహిస్తున్నట్లు భవిత ఐ ఈ ఆర్ పి డివి.రమణ రాజు తెలిపారు. ఈ కేంద్రంలో 0-18 సంవత్సరముల వయసుగల దివ్యంగులు అందరు పాల్గొనాలని, ఉదయం 10 గంటల నుండి ఆటలు పాటలు,పరుగు పందెం,క్యారమ్స్ మ్యూజికల్ చైర్ మొదలగు ఆటలను నిర్వహించడం జరుగుతుందని తదనంతరం మండల విద్యాధికారి ఎం. రమణమూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందని భోగాపురం భవిత కేంద్రం ఇంచార్జి డివి రమణ రాజు తెలియజేశారు.

ఆక్రమ పించనుదారునిపై చర్యలు తీసుకోవాలి

ఏంపిడిఓకు ఫిర్యాదు చేసిన గ్రామనాయకులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని దబ్బిరాజు పేట గ్రామానికి చెందిన తాడి కృష్ణ అనే వ్యక్తి ఏటువంటి వైకల్యం లేకుండా అక్రమంగా వికలాంగుల పింఛను పొందుతున్నాడని గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దండుపాటి సత్తిబాబు ,చామంతుల గంగాధరలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్రాత పూర్వకంగా పిర్యాధు చేసారు.తాడి కృష్ణ ట్రాక్టరుతో పాటు అన్ని వాహనాలు నడపగలడని అలాగే హేవి లైసెన్సు పొందాడని అలాంటి వ్యక్తికి సదరం ధృవీకరణ పత్రంలో 80శాతం వుండేలా తప్పుడు ధృవపత్రం పొంది అటు ప్రభుత్వంను ఇటు ఆదికారులను మ్మోసం చేసి కొన్నెళ్ళుగా పింఛను సొమ్ము తీసుకుంటున్నాడని అ పిర్యాధులో పెర్కొన్నారు.అలాంటి వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.మండల పరిషత్ కార్యాలయంలో ఏం.పి.డి.ఓ లేకపోవటంతో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జి.రవిప్రసాదుకి పర్యాదు అందజేశారు.

జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ధర్మవరం విద్యార్థికి బంగారు పతకం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామ జెడ్పీ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న కిలారి శ్యామసుందర్ జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో బంగారు పతకం సాధించాడని ఉపాధ్యాయుడు రహీం షేక్ లాల్ శుక్రవారం తెలిపారు. బంగారు పతకం సాధించిన విద్యార్థి శ్యామసుందర్ ను ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, విద్యార్థులు అభినందించారు.

సారిక లో 7 న ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ

- లబ్దిదారులంతా హాజరు కావాలి
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం : పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద విజయనగరం నియోజకవర్గం లో 2 వ విడత ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ జరుగుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. ఈ నెల 7న విజయనగరం నియోజకవర్గం పరిదిలోనున్న సారిక లో పట్టాల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్ల పై డిప్యూటీ స్పీకర్ మేయర్ విజయలక్ష్మి తో కలసి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్.డి.ఓ సూర్య కళ, మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు తో సమీక్షించారు. సారిక లే అవుట్ నందు 3569 ఇళ్ళ స్థలాలను గుర్తించడం జరిగిందని, వాటిలో 47 వార్డులకు సంబంధించిన 3455 మంది అర్హులైన లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 7 న వారందరికీ పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్, రెవిన్యూ శాఖల వారు సమన్వయంగా పని చేసి విజయవంతం చేయాలనీ సూచించారు. వార్డ్ వారీగా లబ్దిదారుల జాబితాలను కార్పొరేటర్లకు అందజేయాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. సచివాలయం ద్వారా లబ్ది దారుల వెరిఫికేషన్ జరగాలని, ఇచ్చిన అడ్రస్ నందు లబ్ది దారు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలనీ తెలిపారు. లబ్దిదారులందరినీ వార్డ్ కౌన్సిలర్లు సచివాలయాల సిబ్బంది ద్వారా ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి 3 వేల మంది పైబడి హాజరవుతారని, వారందరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.మున్సిఅల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు ఏర్పాట్ల పై వివరించారు. 4 బ్లాక్ లుగా ఏర్పాటు చేసి లబ్ది దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పట్టాలు ఇచ్చేందుకు సిద్దం చేశామన్నారు. ఇప్పటికే పట్టాలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 90 రోజుల ఇళ్ళ పట్టాలన్నీ మజూరు చేయడం జరిగిందని, ఎలాంటి పెండింగ్ లేదని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ ఈ. రేవతీ దేవి, కార్పొరేటర్లు, విజయనగరం ఎం.పి.పి మామిడి అప్పల నాయుడు, తహసిల్దార్ బంగార్రాజు, హౌసింగ్ డి.ఈ , ఎ.ఈ లు పాల్గొన్నారు.

దళిత సంఘాలకు నిరాశ మిగిల్చిన ఎస్సీ శాసనసభ కమిటీ పర్యటన

డిబియస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జిల్లా పర్యటనకు వచ్చిన ఎస్సీ శాసన సభా కమిటీ చైర్మన్ జిల్లాలో గల దళిత సంఘాలతో ఎటువంటి సమావేశం నిర్వహించి,వినతిపత్రాలు స్వీకరించక పోవడం అత్యంత దారుణమని, జిల్లాలో దళితులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలను గుర్తించకపోవటం చాలా అన్యాయమని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. డి.బి.ఎస్.యు.కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.గత అనేక సంవత్సరాలుగా, ఏ శాసన సభా కమిటీ చైర్మన్ లు జిల్లాకు పర్యటనకు వచ్చినా, సమీక్షలు నిర్వహించినా, ముందుగా జిల్లాలో దళిత సంఘాలతో చర్చించి, వినతి పత్రాలు తీసుకొని ,తదుపరి అధికార్లుతో సమీక్షలు నిర్వహించేవారు. గత ప్రభుత్వాలలో వచ్చిన చైర్మన్ హోదాలో వచ్చిన గంగారామ్, పబ్బి వెంకటస్వామి,వి.అనిత వంటి వార్లు శాసన సభా కమిటీ చైర్మన్ హోదాలో వచ్చినప్పుడు ముందుగా నాయకులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించి, దళిత నాయకుల సమక్షంలో అధికార్లు తో సమీక్ష నిర్వహించేవారు. కానీ గొల్ల బాబూరావు నాయకత్వం లో ఇపుడు వచ్చిన ఎస్సీ శాసన సభా కమిటీ ఈ పద్దతికి మంగళం పాడి, రహస్యంగా నాలుగు గోడల మధ్య అధికార్లతో సమావేశం నిర్వహించటం చాలా విడ్డూరంగా వుందని అన్నారు. దళితుల సమస్యలు వినకుండా, తూతూ మంత్రంగా చేతులు దులుపుకోవడం వలన దళితులకు ఈ పర్యటన తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న కులవివక్షత, రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయ ప్రవేశం నిషేధం, పెరుగుతున్న దళితులపై దాడులు, అత్యాచారాలు, 41 శాఖల్లో గల సబ్ ప్లాన్ నిధులు అమలు, దళిత బాదితులపై పెరుగుతున్న కౌంటర్ కేసులు నమోదు, రాజకీయ కమిటీలుగా మారిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు వంటి కీలక సమస్యల పై దృష్టి కేంద్రీకరించక పోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. దళితుల సంఘాలకు భాగస్వామ్యం కల్పించకుండా ఇటువంటి సమీక్షలు ఎన్ని చేసినా, ఎంత పర్యటించినా దళితులకు ప్రయోజనం లేదని, ఇకనైనా రాజ్యాంగ బద్ధంగా శాసన సభ దళితుల సంక్షేమం, హక్కుల అమలుకు కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఆ దిశగా అడుగులు వేసి సామాజిక ఆర్థిక న్యాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రాజ్యాంగ బద్ధమైన ఈ కమిటీ వచ్చిన జిల్లా కలెక్టర్, గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని దళిత సంఘాలకు భాగస్వామ్యం కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు కోరుకొండ వరలక్ష్మీ, ఎస్.వర ప్రసాద్, నీలపు కలావతి పాల్గొన్నారు.

అమరగాయకుడు ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ఘంటసాల శత జయంతిని పురస్కరించుకుని ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శుక్రవారం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఆవరణలో ప్రశాంతి సంగీత వాయిద్య శిక్షణ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన అమర గాయకునికి అమృత గలార్చన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘంటసాల ఒక పరిపూర్ణ గాయకుడు అని, మంచి సంస్కారం గల మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. గాయకులు చాలా మంది ఉంటారు కానీ, గంధర్వ గాయకులు శతాబ్దానికి ఒక్కరో ఇద్దరూ జన్మిస్తారని అన్నారు. నేటి తరానికి బాలసుబ్రమణ్యం గంధర్వ గాయకుడు అయితే, నాటికి నేటికి, ఎప్పటికీ ఘంటసాల అని అన్నారు. ఎన్నో మధురమైన గీతాలను పాడి తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మధుర గాయకుడు ఘంటసాల అని అన్నారు. తెలుగు భాష ఉన్నంత వరకు, తెలుగు నేల ఉన్నంతవరకు ఘంటసాల గానామృతం తెలుగు ప్రజల గుండెల్లో నిక్షిప్తమై ఉంటుందన్నారు. అనంతరం శత జయంతి సందర్భంగా డాక్టర్ శరత్ చంద్ర స్వర సారథ్యం లో అమర గాయకునికి అమృత గలార్చన కార్యక్రమం కళాభిమానులను రంజింప చేసింది. అనంతరం నిర్వాహకులు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణికి సాలువ కప్పి, ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపుగంటి ప్రకాస్, గ్రంధి విష్ణుమూర్తి, ఎం రామారావు, ముచ్చు రామలింగస్వామి, సంగీత కళాశాల అధ్యాపక సిబ్బంది, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

జీడి, అరటి పంటలకు బీమా వర్తింపజేసేందుకు కృషి

ధాన్యం సేకరణకు గోనెసంచుల కొరత రానివ్వం
జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-విజయనగరం: రెండు జిల్లాల్లో జీడి, అరటి పంటలకు బీమా సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గోనె సంచులను సరఫరా చేస్తామని అన్నారు. జిల్లా పరిషత్ ఏడు స్థాయి సంఘాల సమావేశాలను, ఆయా సంఘాల ఛైర్మన్ల అధ్యక్షతన జెడ్పి సమావేశ భవనంలో శుక్రవారం వరుసగా నిర్వహించారు. ముందుగా జరిగిన 3వ స్థాయి సంఘ సమావేశంలో, వ్యవసాయం, ధాన్యం సేకరణ అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ, గోనెసంచుల కోసం రైతులు ఆందోళన చెందవద్దని, కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే దీనికోసం వివిధ చర్యలను తీసుకోవడం జరిగిందని చెప్పారు. కోతలు జరిగి, కొనుగోలుకు ధాన్యం సిద్దంగా ఉన్నచోట, వెంటనే గోనె సంచులను పంపించడం జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లాలో జీడి పంటకు, పార్వతీపురం జిల్లాలో అరటి పంటకు బీమా సదుపాయం ఉందని చెప్పారు. ఈ రెండు పంటలకూ రెండు జిల్లాల్లో బీమా సదుపాయాన్ని కల్పించేందుకు, సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. దీనివల్ల వేలాదిమంది పేద రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. జిల్లాలో పశు సంపద వృద్ధికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలను తీసుకుందని చెప్పారు. కృత్రిమ గర్భధారణ పద్దతుల ద్వారా మేలు జాతి పశు సంపదను వృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. జెడ్పి వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, పలువురు ఇతర సభ్యులు మాట్లాడుతూ, గోనె సంచులకు కొరత రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో

గిరిజన సమస్యలను ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: జిల్లాలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలను ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలని జిల్లా గిరిజన జేఏసీ ప్రెసిడెంట్ తుమ్మి అప్పలరాజు దొర అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గిరిజన సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలియజేసి డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వవద్దని అన్నారు. ఇతర కులాల నుండి గిరిజనమని చెప్పుకొని రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించి గిరిజన సర్టిఫికెట్లు పొందుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకొని ఆ కుల ధృవీకార పత్రాలను రద్దు చేయాలని కోరారు. గిరిజనులు పోడు భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తుంటే వారికే సాగుకు కల్పించి ప్రభుత్వము పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వాటిని ప్రభుత్వము పరిష్కరించాలని అన్నారు. కొండ ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు రహదారులు, సాగునీరు, తాగునీరు, పక్కా ఇల్లు, పింఛన్లు వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గిరిజనులు అమాయకులని వారిపైన అన్యాయంగా కేసులు పెట్టి ఇరికించడం దారుణమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే గిరిజనులందరికి కుల ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వము మంజూరు చేయాలని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వము జీవో నెంబర్ 52 తీసుకువచ్చి గిరిజనులకు అనేక ఇబ్బందులు కలిగించిందని అన్నారు. తక్షణమే ఆ జీవోను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి దుక్క సీతారా ము తదితరులు పాల్గొన్నారు.

రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కళాశాల విద్యార్థులకు పతకాల పంట

విశాలాంధ్ర-బొబ్బిలి : రాజా కళాశాల విద్యార్థులు నవంబర్ 29వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ లో 3 బంగారు మరియు ఒక సిల్వర్ మెడల్ సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్లా. వీరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్ నందు బంటు త్రివేణి ద్వితీయ బిఎ , షాట్పుట్ నందు బంగారు పతాకాన్ని, డిస్కస్ త్రో నందు బంగారు పతాకాన్ని గెలుపొందారు. ద్వితీయ బీఎస్సీ ఎంపీసీ చదువుతున్న కె. కృష్ణవేణి 20 కిలోమీటర్ల వాక్ నందు బంగారు పతాకాన్ని సాధించినట్లు, అలాగే బీకాం ఫైనల్ చదువుతున్న గంగులు 400 మీటర్ల హార్డిల్ నందు సిల్వర్ పతాకాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చినందులకు గాను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.ప్రభాకర రావు మరియు ఫిజికల్ టీచర్ శ్రీ జె. ఎస్.శ్రీనివాస్ లను అభినందించారు. ఈ విద్యార్థులను, కళాశాల చైర్మన్ శ్రీ ఆర్.వి. సుజయ్ కృష్ణ రంగారావు గారు మరియు కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ ఆర్ బదరి గారు అభినందించారు.

రేగిడి మండలానికి 260 ట్యాబులు

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆమదాలవలస మండల కేంద్రంలో ఉన్న విద్య వనరుల కేంద్రానికి ఎనిమిదో తరగతి విద్యార్థులకు సంబంధించి 260 ట్యాబులు చేరినట్లు ఎంఈఓ ఎం వరప్రసాద్ రావు తెలిపారు. ఈ ట్యాబులు జిల్లా విద్యాశాఖ అధికారులు పంపించినట్లు తెలిపారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేసేందుకుకార్యాలయానికి వచ్చి తీసుకువెళ్లాలన్నారు. విద్యార్థులనివేదికలు తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు.

ఇదేం ఖర్మ పేరుతో టిడిపి నిరసన

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, అస్తవ్యస్త పాలనతో ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, రాష్ట్రప్రజలు ఇదేం కర్మ రా బాబు అనుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు వైసీపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అరాచక పాలనను అంతమొందించకపోతే రాష్ట్రం అథోగతి పాలవుతోందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. టిడిపి చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన శ్రీకారం చుట్టారు. టిడిపి ముఖ్యనాయకులతో కలిసి జిల్లా సమస్యలపై కలెక్టర్ సూర్యకుమారికి వినతిని అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ వద్ద టిడిపి శ్రేణులతో కలిసి పెద్దఎత్తున్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. జైలుకు వెళ్ళిన వ్యక్తిని నమ్మి ప్రజలు పట్టం కట్టారని, అరాచక పాలనతో అవస్థలకు గురవుతున్నారని అశోక్ గజపతిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్ర విభజన ప్రయోజనాలను సాధించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు విమర్శించారు. ప్రజా సమస్యలు పరాష్కరించాలంటూ నిరసన ప్రదర్శన చేసినట్లు చెప్పారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యలు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయని, ఏపీకి ఇలాంటి ఖర్మను ప్రజలే తేవడం దురదృష్టకరమన్నారు. ప్రజల సొమ్ము లూటీ చేసి జైలుకు వెళ్లివచ్చినవారిని.. అందలం ఎక్కించడం మన ఖర్మ అన్నారు. జైలుకు వెళ్లి వచ్చినవారంతా మహాత్మాగాంధీలు కాదన్నారు. జీతాలు కూడా సకాలంలో పొందకపోవడం ఉపాధ్యాయుల ఖర్మ అని అశోక్ గజపతిరాజు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి !

మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు

పూసపాటి రేగ : రాష్ట్రానికి ఇదేమి కర్మని ఒక అభివృద్ధి లేదు ముందు చూపులేదు దివాలా దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తూ ఎవరైనా చేస్తుంది తప్పు అని హితవు చెప్పబోతే వాళ్లపై కక్షపూరిత చర్యలు తప్ప రాష్ట్రంలో పరిపాలన ఏమీ జరగట్లేదు అని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు శుక్రవారం వెంపడం గ్రామంలో జరిగిన ఇదేమి కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొని ప్రజలకు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వివరించారు ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు వ్యాఖ్యానించారు రాష్ట్రంలో ప్రతిదీ కూలగొట్టడంతప్ప నిలబెట్టడం జరగలేదని. రాజ్యాంగాన్ని అనుసరించి వచ్చిన పదవిని అధికారాన్ని అనుభవిస్తూ రాజ్యాగబద్ధంగా పరిపాలన చేయటం లేదని . సామాన్య ప్రజలు దగ్గరనుంచి ప్రజా సమస్యల పై అవగాహన కలిగి ప్రశ్నించే వారిపై దాడి చేయడం తప్ప రాష్ట్రంలో మరి ఏ విధమైన ప్రోటోకాల్ అమలు జరగట్లేదు అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ఎంతమంది ముఖ్యమంత్రి వచ్చినప్పటికీ ఎప్పుడు ఇంత ఘోరంగా పరిపాలన సాగలేదని సామాన్యులు నడిచే రోడ్లను సైతం బాగు చేసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వం దిగజారి పోయిందని గవర్నమెంట్ ఉద్యోగులకు సైతం జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని ఆయన దుయ్యబద్దారు ఈ కార్యక్రమంలో పతివాడ నారాయణస్వామి నాయుడు తో పాటు,మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక గరివిడి,అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం ఉదయం డిసెంబర్ 1వ తేదీన యూనివర్సిటీ స్థాయి జెఎన్‌టీయూజీవి-పురుషుల కబడ్డీ ఎంపికలు విజయనగరం జిల్లా జొన్నాడ దగ్గర వున్న లెండి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగాయి. ఈ ఎంపికల్లో ఉత్తరాంధ్రలో ఉన్న వివిధ ఇంజనీరింగ్ కాలేజీలు నుండి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు,ఇందులో మన కాలేజీ బీటెక్ విద్యార్థి యన్.దీరజ్ యాదవ్ ఈ నేల 7 నుండి 10 వ తేదీ వరకు బెంగళూరు సిటీ యూనివర్సిటీ లో జరగబోయే ఏఐయూ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ వి. జాషువ జయప్రసాద్ గారు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. మరియు అనుదిన విద్యా ప్రణాళికతో పాటు ఇటువంటి ఆటల్లో ప్రతిభ కనబరచటం ద్వారా జీవితంలో ఉన్నత ఆశయాలు సాధించడానికి మార్గం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వద్దాది వెంకట కుమార్ ను అభినందించి, భవిష్యత్తులో మరింతగా శిక్షణ ఇచ్చి మరెన్నో పథకాలు సాధించేదిగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏవో జి.అనిల్‌కుమార్, కాలేజీ వ్యాయామ ఉపాధ్యాయులు వద్దాది వెంకటకుమార్, ఎమ్.ఈశ్వరావు పాల్గొన్నారు.

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన శ్రీరామ్ విద్యాపీఠం విద్యార్థులు

గరివిడి: డిసెంబర్ 1న విజయనగరం రాజీవ్ క్రీడా మైదానం లో జరిగిన అండర్ 19 కుస్తీ పోటీలలో శ్రీరామ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు వి. లావణ్య, ఎమ్ రోహిణి, ఎ భాగ్యశ్రీ, ఆరుద్ర, వి మురళి కృష్ణ, డి మధు విజయ పతాకం ఎగురవేసి, రాష్ట్ర స్థాయిలో 4,5,6న చిత్తూరు లోజరగబోయే రాష్ట్ర స్థాయిలో తలపడనున్నారు అదేవిధంగా ఎస్ డి ఎస్ డిగ్రీ విద్యార్థిని గాయత్రీ థర్డ్ బి ఎస్ సి,1500 మీటర్స్ రన్ సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో భువనేశ్వర్‌లో ఆడనున్నారని వివిధ క్రీడల్లో రాణిస్తున్న తమ విద్యార్థులను లికాలేజీ కరస్పాండెంట్ శ్రీ కమలాకర్ రావు గారు ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, డాక్టర్ శ్రీమతి ప్రసన్నలక్ష్మి అకడమిక్ అడ్వైజర్ బి రవి గారు పి డి లు శ్రీనివాస్, భానుమూర్తి ఒక ప్రకటనలో ప్రశంసించారు.

వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వాలంటీర్ల పోస్టులకు ఎంపీడీవో గన్న వరపు కాశీ విశ్వనాధరావు, తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కందిసగ్రామంలో మూడు వాలంటీర్ పోస్టులకు ముగ్గురిని ఇంటర్వ్యూలు నిర్వహించారు. అలాగే అంబాడ వెంకటా పురం వాలంటీర్ పోస్టుకు ఒకరు.వీరికి ఎంపికపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

ఆడ పేయి దూడల ఉత్పత్తి పథకం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గంట్యాడ: రాష్ట్రీయ గోకుల మిషన్ సౌజన్యంతో ప్రభు త్వం పెయ్యి దూడలపథకాన్ని అమలు చేస్తుందని పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహ అధికారి డాక్టర్ ఎన్ దామోదర్ రావు అన్నారు లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పెయ్యి దూడల ఉత్పత్తిఅనే అంశంపై గంట్యాడప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో ప్రాంతీయ పశు వైద్యశాల నందు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం చేపట్టడం జరిగినది. విజయనగరం డిప్యూటీ డైరెక్టర్ ఏ రామచంద్రరావు మాట్లాడుతూ ఈ పథకము ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ పర్వావేట్స్ గోపాల మిత్రులు పాల్గొన్నారు.

విజయవాడ కనకదుర్గను దర్శించుకున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ తల్లిని నెల్లిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వైధిక సిబ్బంది పూర్ణకుంభంతో ఎమ్మెల్యే బడ్డుకొండకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రేగిడి : లింగ వివక్షతకు ఇక ముగింపు తప్పదని రాజాం క్లస్టర్ శ్రీనిధి మేనేజర్, భాస్కర్ రావు ఏపిఎం మంగమ్మఅన్నారు.శుక్రవారం వావిలవలస, లింగాల వలస తదితర గ్రామాల్లో లింగ వివక్షతపై గ్రామాల్లో విస్తృతంగా కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. ముందుగా ఆయా గ్రామాల్లోర్యాలీలు నిర్వహించి లింగ వివక్షత పై అవగాహనకార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలోవీఓఏలు, సీసీలు మహిళా సంఘ సభ్యులు ఉన్నారు..

గిరిజనులకు ఆరోగ్యం పై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని, వెలగవలస పంచాయతీ పిండిలోవ గిరిజన గ్రామంలో గిరిజనలకు ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఐఆర్పి డబ్ల్యుఏ ఆధ్వర్యంలో గిరిజనులకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామాన్ని బాగు చేసుకోవాలని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియజేశారు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం మీద ఆహార పదార్థాల మీద అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తాడి రమేష్ రిటైర్డ్ ఆర్మీ, బోటు రామకృష్ణ, నందిగామ ముని సాయి పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐ ఆర్ పి డబ్ల్యూ ఏ సంస్థ మేనేజర్ డైరెక్టర్ కాళీ ప్రసాద్(ప్రకాష్) పాల్గొని చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లను అందజేశారు.

ఆర్టీసీ బస్సును ప్రారంభించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో నగళ్ళ వలస గ్రామంలో శుక్రవారం ఆర్టీసీ బస్సును రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గ్రామ సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు విద్యార్థులు, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు, ఆర్టిసి బస్సు లేక కాలేజీకి వెళ్లడం ఇబ్బంది పడుతున్నామని తన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మంత్రి స్పందించి ఆర్టీసీ బస్సును గ్రామానికి అందించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ గదల బంగారమ్మ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ అప్పల నాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, వైసిపి నాయకులు అంబళ్ల చిన్నారావు, వరద ఈశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు

బానిసత్వ నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బానిసత్వ నిర్మూలన దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బానిస వ్యవస్థ మధ్యయుగ భారతదేశ కాలం నుండి అమలులో ఉందన్నారు. జమీందారీ వ్యవస్థ జమిందారి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిందన్నారు. చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్త్రీ, పురుషులతో సంబంధం లేకుండా జమిందార్లు, భూస్వాములు, రాజకీయ నాయకులు సామాన్య ప్రజానీకాన్ని కట్టు బానిసలుగా పొలాల్లోని ఇంట్లోని పని చేయించుకునే వారని తెలిపారు. దేశ ప్రజలు కడు బానిసలుగా ఉండేవారని, మహాత్మా గాంధీ సారధ్యంలో, నెల్సన్ మండేలా సారథ్యంలో, అబ్రహం లింకన్ తదితరులు బానిస వ్యవస్థ రద్దు కోసం పోరాటాలు జరిగాయని తెలియజేశారు. కార్యక్రమంలో కె.వాసుదేవరావు, భాస్కర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి కొళాయి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో కెల్ల గ్రామంలో శుక్రవారం ఇంటింటా కొళాయి పనులకు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు భూమి పూజ చేశారు ఇంటింటి కొళాయి పనులకు రూ.కోటి 24 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు, ప్రతి ఇంటికి నాణ్యమైన సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పిటిసి అప్పల నాయుడు, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, పశుగణాభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, వైసిపి నాయకులు అంబళ్ళ చిన్నారావు, వరద ఈశ్వరరావు, సర్పంచ్ లక్ష్మి, కెల్ల సురేష్, ఎంపీడీవో కళ్యాణి, తాసిల్దార్ పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని జిల్లా ఎమునైజేషన్ అధికారి డాక్టర్ జగన్మోహన్రావు అన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి.ఐ.ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పలు గ్రామాలు వెంకంపెట, చిన్నబొండపల్లి, ఎమ్.అర్ నగరం, విక్ర పురం, సివిని సందరంచి చిన్న పిల్లల టీకాల కార్యక్రమ నిర్వహణ రికార్డులను శుక్రవారం పరిశీ లించి ఇంతవరకు వేసే టీకా లు అన్నింటినీ తారీఖు ల వారీగా రికార్డుల్లో నమోదు నివేదికలను పరిశీలించారు. అదే విధంగా సంబంధిత ఆర్సిహెచ్ పోర్టల్ లో ఆన్లైన్ పూర్తి స్థాయిలో చేసినది లేనిది పరిశీలించి పెండింగ్ ఉన్నవాటిని గుర్తించి వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. టీకా నిర్వహణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి , వెంటనే ఆన్లైన్ చేయడం వల్ల ఆ యా ప్రాంతాల వారీగా టీకా నిర్వహణ ను , వ్యాక్సిన్ నిల్వ లు ను మరింత నిశితంగా పరిశీలించవచ్చని తద్వారా చిన్నారులరికీ సకాలంలో టీకాలు అందేలా పర్యవేక్షణ చేయ వీలవుతుందని డిఐ ఓ జగన్మోహన్ వైద్య సిబ్బంది కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్స్, ఎఎన్ ఎమ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పనులు వేగవంతం చేయండి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బొబ్బిలి : త్రాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని మునిసిపల్ కమిషనర్ యస్. శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఏ.ఐ.ఐ.బి ద్వారా సువర్ణముఖి నది ఆధారంగా నిర్మించబడుతున్న త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్ క్రింద ఐ.టి.ఐ. కాలనీలో 1000 కె.ఎల్. కెపాసిటీ గల ఎలివేటెడ్ లెవెల్ సర్వీసు రిజర్వాయర్ పనులను పరిశీలించారు. సూపర్ వైజరును పని జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

అంటిపేటలో ధాన్యాల నాణ్యతపై అవగాహన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని అంటిపేట రైతుభరోసా కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంను నిర్వహించారు. రైతులవద్ద నుండి ధాన్యాలు నాణ్యతాపరీక్ష గూర్చి, రైతుల కల్లాల దగ్గర నుండి తీసుకునే ధాన్యం నాణ్యతా ప్రమాణాలను గురించి ఏఓ అవినాష్ అవగాహన కల్పించారు.అలాగే రైతుల కల్లాల్లో రాసిపోసిన ధాన్యాలనుసాంకేతిక సహాయకుడువెళ్లి పరీక్షించిన తరువాత మాత్రమే ధాన్యాలను తరలించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.అలాగే గ్రామంలో ఉన్న వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆవాహనాలలోనే ధాన్యాలనుపంపించి ఆపైకమును రైతుఖాతాలో వేస్తారని తెలిపారు ధాన్యం ఖచ్చితంగా నాణ్యతా పరీక్షలు చేసి మిల్లులకు పంపాలని గ్రామ వ్యవసాయ సహాయకులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరికి మహేశ్వర్ రావు,మాజీ జడ్పీటీసీ అంబటి కృష్ణంనాయుడు, జిల్లా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ శనపతి తిరుపతి, ఉపసర్పంచ్ బొంగు తిరుపతి, పంచాయతీ సెక్రటరీ శశిభూషణ్,గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి టి.బి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని టి.బి వ్యాధిగ్రస్తులకు ఒక్కొక్కరికి నెలకు సరిపడే పౌష్టి కాహారాన్ని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో వ్యాధుల నుంచి తొందరగా కోలుకోవడానికి అవ కాశం ఉంటుందని వ్యాది .గ్రస్తులంతా క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకొని వైద్యులు ఇచ్చిన మందులు వాడుకోవాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పిస్తే క్షయ(టి.బి) వ్యాధిని అంతమొందించ వచ్చని క్షయ వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సాంకేతికతతో టీబీ వ్యాధిని గుర్తించి వారికి మంచి వైద్యం అందిస్తారని వ్యాధిగ్రస్తులు భయభ్రాంతులకు గురి కావద్దని వారిలో ధైర్యాన్ని నింపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు జె.సి.రాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆపదలో ఉన్న వారికి తగిన సాయం అందు తుందని ఆయన తెలియజేశారు. తాము దత్తత తీసుకున్న టి.బి వ్యాధి గ్రస్తులకు ఆరు నెలల పాటు పౌష్టికా హారాన్ని అందించడం జరుగు తుందని అన్నారు. టి.బి రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, డాక్టర్ శశిభూషన్ రావు, రోటరీ క్లబ్ అధ్య క్షులు జె.సి రాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అప్పారావు, తూముల రాణి, ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయంలో రైతులు నష్టపోరాదు

విశాలాంధ్ర పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం బలిజిపేట మండలం వెంగాపురం, తుమరాడ గ్రామాల్లో పర్యటించారు. వెంగాపురం శ్రీ లక్ష్మి రైస్ మిల్, రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. తేమ, నాణ్యత కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు పూర్తి అవగాహన పొందాలని కోరారు. మద్దతు ధర కంటే తక్కువ ధరకు విక్రయించ వద్దని పిలుపునిచ్చారు.

రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు...

రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు చెల్లించుటకు నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా అంశాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, అయితే రైతుల ధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణముగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన తరువాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దానిని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.పార్వతీపురం డివిజన్ లో 8 కిలో మీటర్ల వరకు ఒక మెట్రిక్ టన్నుకు రూ. 295 లు, పాలకొండ డివిజన్ లో మూడు వందల రూపాయలు స్లాబ్ ధర చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. 8 నుండి 20 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు ఒక మెట్రిక్ టన్నుకు 7 రూపాయలు, 20 నుండి 40 కిలో మీటర్ల వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6.50 రూపాయలు, 40 నుండి 80 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6 రూపాయలు, 80 కిలో మీటర్లు పైబడి ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 5.50 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు.

'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి' గోడ పత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడలో ఇదేమి ఖర్మ,మన రాష్ట్రానికి అను గోడ పత్రికలను మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు ఆవిష్కరించారు. శృంగవరపుకోట మాజీ శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్‌ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు తెలిపారు. అనంతరం సమీప వీధిలో ఉన్న గోడలకు "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి"వాల్ పోస్టర్ లను అతికించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 45 రోజుల్లో వేపాడ మండలంలోని అన్ని కుటుంబాల్ని కలిసి సమస్యలపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఇంచార్జీ పాల్గొనాలని ఆదేశించారు.దీనిలో ఏడెనిమిది ముఖ్యమైన ప్రజా సమస్యలను ఎంచుకొని వాటిపై ప్రతి ఇంట వివరించాలని సూచించారు. మిస్ కాకుండా ఒక మిస్డ్ కాల్ సర్వీస్ o91-92612 92612 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని,మీరు వెళ్లిన ఇంటి వారి నుంచి ఆ నెంబర్ కు ఒక మిస్డ్ కాల్ చేయిస్తే ఆ ఇంటికి వెళ్లినట్టుగా పార్టీ అధిష్టానానికి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,వేపాడ మండల ప్రధాన కార్యదర్శి పోతల వెంకటరమణ టీడీపీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన శని వదిలించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే పతివాడ

విశాలాంధ్ర - డెంకాడ : రాష్ట్రానికి జగన్ శని పట్టిందని దీన్ని వదిలించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పతివాడ అప్పల నారాయణస్వామి నాయుడు అన్నారు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం రాజుల తమ్మాపురం గ్రామంలో ఇదేం కర్మ రా మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టుగా మన రాష్ట్ర పరిస్థితి ఉందని తెలిపారు గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ప్రజలుకు జరుగుతున్న అన్యాయం పైన తెలుగుదేశం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు డెంకాడ మండలం మాజీ ఎంపీపీ కంది చంద్ర శేఖర్ రావు డెంకాడ మండలం మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షలు పల్లె భాస్కర్‌రావు మాజీ .లీగల్ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు మాజీ ఛైర్మెన్ ప్రదీప్ రాజు నెల్లిమర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ, డెంకాడ మండలం ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు సంఘం సురేష్ దాట్ల చిట్టిరాజు కాకర్లపూడి శంకర్రావు రాజు చిక్కాల శేషగిరి కలిదిండి సన్యాసిరాజు ఆవాల సంతోస్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర - గంట్యాడ : మండలంలోని లింగాదారుత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచారంలో భాగంగా కోర్లాం గ్రామంలో పాటు వివిధ గ్రామాలలో బాల్య వివాహాలు అనే అంశంపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలు ప్రజలకు తెలియజేస్తూ జెండర్ ప్రభావము సంబంధిత చట్టాలు మరియు నియమాలు పిల్లల కోసమో వింత ప్రభుత్వ పథకాలు బాల్య వివాహ నివారణ చర్యలు మొదలగు అంశాలపై స్వయం సహాయక సంఘాలు మరియు సమక్యుల పాత్ర గురించి సమావేశాలు నిర్వహించి తెలియజేయడం జరిగినది. స్వయం సహాయక సంఘ సభ్యులుచే ర్యాలీలు ప్రతిజ్ఞలు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి వదం సిబ్బంది, శైలేష్ సీసీలు చినబాబు అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులను ఆదుకోవాలి : ఆకుల దామోదర్‌రావు

విశాలాంధ్ర - బొబ్బిలి : అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించి నప్పటికీ చాలామంది హెచ్ఐవి బాధితులు వారు పడుతున్న ఇబ్బందులను బయటకి చెప్పుకోలేక సతమతమ వుతున్నారని లోక్సత్తా పార్టీ విజయ నగరం జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర్ రావు అన్నారు. ఈ రోజు ఆయన మాట్లాడుతూ ఎపీఎస్ఎసిఎస్ ప్రకారం మే,2022నాటికి రాష్ట్రంలో 2,00,649 మంది రోగులు యాంటీ రిట్రోవైరల్ థెరపీ ఏఆర్టిలో ఉన్నా. వారిలో 85, 089 మంది పురుషులు, 1,07,178 మంది మహి ళలు మరియు 601 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. 7,310 మంది హెచ్ఐవి బాధితులు మన విజయ నగరం జిల్లాలో ఉన్నారు. వేళ్ళలో చాలా మందికి హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు అందక, పౌష్టికాహారం కొనుక్కోలేక చాలా మంది చనిపోతున్నారు. వీరి యొక్క సమస్యలు బయటకి చెప్పుకోలేక చాలా మంది సతమతమవుతున్నారని. వీరి గురించి పట్టించుకునే నాథుడే లేరని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 2 న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని తూతూ మంత్రంగా జరిపి చేతులు దులుపుకుంటున్నారే తప్ప బాధితుల సమస్యల గురించి సంబంధిత అధికారులు, నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సత్తా పార్టీ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది ఏంటంటే ఈ హెచ్ఐవి బాధితులకు దీర్ఘకాలిక పింఛన్లు, పౌష్టిక ఆహారం అందజేయాలని అలాగే అన్ని జిల్లాలలో ఏఆర్టీ సెంటర్లు ఏర్పాటు చేసి మందులు సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో నియంత పాలన : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శృంగవరపుకోట పట్టణంలో శుక్రవారం "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా శ్రీ దుర్గాదేవి ఆలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, పార్టీ నాయకులు పట్టణంలోని 8, 9, 11, 14వ వార్డులలో పర్యటించి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదేం ఖర్మ ఫోరమ్ ను ప్రారంభించామని, గుర్తించిన సమస్యలతో ఫారం నింపిన తర్వాత మిస్ కాకుండా ఒక మిస్డ్ కాల్ సర్వీస్ o91-92612 92612 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని , ఒక మిస్డ్ కాల్ చేయించి తద్వారా మీ సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెద్దవీధి రామాలయం వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, కార్యదర్సులు, రాష్ట్ర, నియోజకవర్గ ఐటీడీపి నాయకులు, ఇతర వివిధ హోదాల్లో ఉన్న వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

న్యాయవాదుల భద్రత చట్టం చేయాలి : గంగాధర్ డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : ఇటివలీ రెండు తెలుగు రాష్ట్రాల్లో న్యాయవాదులపై భౌతిక దాడులు, హత్యలు జరుగుతున్న నేపథ్యంలో తీవ్ర అమానుష చర్యలు గా ఖండించవల్సిన అవసరం ఉందని ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలికి చెందిన న్యాయవాది తుమరాడ గంగాధర్ అన్నారు. శుక్రవారం ఐ డిమాండ్ ఫర్ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అంటూ నిరసణ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో న్యాయవాదుల గృహాలపై అనుమతి లేకుండా చొరబడడం, చరవాణీల ద్వారా బెదిరింపులకు పాల్పడడం, కోర్టు ఆవరణంలో ప్రత్యక్ష వాగ్వాదాలకు దిగడం, పరిపాటిగా మారాయని అలానే నిత్యం అసాంఘిక శక్తులు బహిరంగ ప్రదేశాల్లో భౌతిక దాడులు, హత్యలతో న్యాయవాదులపై చేస్తూ ప్రభుత్వాలకు ముఖ్యంగా న్యాయవ్యవస్థకే సవాళ్లు గా నిలుసున్నారని తెలిపారు. అలానే ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ సభ్యులు బిఎస్ ఆర్ మూర్తి, బిట్ర శ్రీనువాసురావు, గుర్రాల కృష్ణ లు న్యాయవాదుల భద్రతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకాగ్రత చూపి తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును తీర్మాణం చేయాలని లేదా ఉన్న చట్టాలలోనే సవరణలు చేయాలని ఖిప్తి చేశారు. న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులు, హత్యఘటనల విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానం ద్వారా కాలయాపన లేని విచారణలతో ముద్దాయిలకు సాధారణ శిక్షలకన్నా మించి నేరం వాస్తవమని తేలితే మిక్కిలి ఖఠినమైన శిక్షలు విధించాలని, ఈ సంధర్భంగా ఓ ప్రైవేటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో న్యాయవాదులు ఐక్యతతో ముందుకు వెళ్లవల్సిన అవసరముందని ఆంధ్రా లాయర్స్ అషోషియేషన్ కమిటీ తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు : రేఖ

విశాలాంధ్ర - పార్వతిపురం రూరల్ : రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రేఖ అన్నారు శుక్రవారం మండలంలోని వెంకంపేట రైతు భరోసా కేంద్రం వద్ద 500 ధాన్యం బస్తాలు అడ్డాపు శీల రైతు భరోసా కేంద్రం వద్ద 200 ధాన్యం బస్తాలు రైతులు విక్రయించిన ధాన్యాన్ని మిల్లర్లకు పంపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రేఖ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆయా గ్రామాలు సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు తరలించి విక్రయించాలని సూచించారు రైతులు తీసుకువెళ్లిన ధాన్యాన్ని ప్రభుత్వం సూచించే విధంగా తేమ నాణ్యత తదితర అంశాలను పరలోనికి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు తీళ్ల కృష్ణారావు రామోలు రామకృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవనాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : పట్టణంలోని చర్చి వీధిలో గల సన్యాసిరాజు ఉద్యానవనాన్ని పట్టణం ప్రజలు సద్వినియోగపరుచుకొని ఆహ్లాదకరమైన ఆనందాన్ని గడపాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పురపాలక సంఘం బెలగాం ప్రాంతంలో గల డాక్టర్ సన్యాసి రాజు స్మారక ఉద్యాన వనం ను ఆధునికరించి అనేక అదునూతన సౌకర్యాలు ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం ఉద్యానవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. గత కొన్ని దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోనక, నిరాదరణ గురై పట్టణ ప్రాంత ప్రజలకు ఒక మంచి ఉద్యానవనాన్ని అందించలేని పరిస్థితుల్లో నుంచి నేడు తమ ప్రభుత్వంలో పాలకవర్గం ఆధ్వర్యంలో ఉద్యనవనాన్ని ఆధునికరించి ఆహ్లాదకరమైన వాతావరణం సమకూర్చి, అదునూతన వ్యాయామ పరికరాలను, వాకింగ్ ట్రాక్ను ఏర్పాటు చేసి పట్టణ ప్రాంత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందని, నేడు వాటిని తన చేతుల మీదుగా ప్రారంభించేసి ప్రజలకు అంకితం చేయడం ఆనందదాయకం అన్నారు. కావున పట్టణ ప్రాంత ప్రజలందరూ కూడా అహ్లాదకరమైన వాతావరణంతో కూడిన ఉద్యానవనాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యాయామ పరికరాలను వినియోగించుకొని చక్కని శరీర సౌష్టవంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్ సభ్యులు ఏన్ సుధీర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్, ఏ ఈ ఆనంద్, వైసీపీ సీనియర్ నాయకులు బి ఆదినారాయణ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లకు సొంత భవన నిర్మాణాలు చేపట్టండి

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలంలో పిరిడి, కలువ రాయి ,బొబ్బిలి పట్టణములో బీసీ హాస్టల్ లకు సొంత భవనాలు నిర్మించి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బొబ్బిలి మండల ఉప తాసిల్దార్ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య డివిజన్ కార్యదర్శి బి.రవి కుమార్ మాట్లా డుతూ బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటు వంటి బీసీ హాస్టల్లకు ఇంత వరకు సొంత భవనాలు లేకపోవడం వల్ల సరైన మౌలిక వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్రమని ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గంలో దాదాపుగా అధిక సంఖ్యలో బీసీ నేతలే చట్టసభలకు వెళుతున్న ఈ నియోజకవర్గంలో బీసీ విద్యార్థులకు సొంత హాస్టల్ భవనాలు కు కృషి చేయక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ బిల్డింగుల్లో కనీస వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పిరిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి సచివాలయాన్ని నిర్మించి అక్కడ ఉన్న చుట్టుపక్కల గ్రామాల బీసీ విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. ఇకనైనా ఈ ప్రభుత్వానికి ఈ నియోజకవర్గ బీసీ రాజకీయ నేతలకు నిజంగా బీసీ విద్యార్థులపై చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ఏదైతే అద్దె భవనాల్లో కొనసాగుతున్న బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలి లేని పక్షంలో విద్యార్థుల ఐక్యం చేసి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి హరి, వికాస్ పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - సీతానగరం : 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ, విద్యార్థులు ఓటు హక్కును నమోదు చేసుకోవడం మన సామాజిక బాధ్యతగా భావించాలని తహశీల్దార్ ఎన్వీ రమణ చెప్పారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఓటుహక్కునమోదుపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజా స్వామ్యమైన మన భారత దేశంలో ప్రజా ప్రతినిదులను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొబ్బిలి రేణుక,ఎన్ ఎస్ ఎస్ పిఓలు తెర్లి. రవికుమార్, దాసరి రామకృష్ణ తదితర జూనియర్ లెక్చరర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

గ్రోత్ సెంటర్ పరిశ్రమల్లో స్థానికులకు మొండి చెయ్యి : సీఐటీయూ

విశాలాంధ్ర - బొబ్బిలి : పరిసర గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన గ్రోత్ సెంటర్లో పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. గ్రోత్ సెంటర్, పరిసర గ్రామాల్లో శుక్రవారం సీఐటీయూ నాయకులు ఎస్.గోపాలంతో పర్యటించారు. గ్రోత్ సెంటర్లో కాలుష్యాన్ని వెదజల్లే ఫెర్రో పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి పనులు చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు నామమాత్రంగా ఉద్యోగాలు ఇచ్చి ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువమందిని తీసుకువచ్చి పనులు చేపించడంతో స్థానికులకు ఉపాది లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో ఫెర్రో వ్యర్థాలు రోడ్లుపైన, రోడ్లు పక్కన పడేస్తే వాటిలో ఉన్న ముడి సరుకును ఏరుకుని పాత ఇనుము షాపులలో అమ్ముకుని జీవనం సాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులపై కాలుష్యాన్ని విడిచిపెట్టి ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. గ్రామాలు వెళ్లి ప్రజల పరిస్థితి చుస్తే దయనీయంగా ఉందన్నారు. స్థానికులకు న్యాయం చేయాల్సిన పాలక పార్టీలు కాంట్రాక్టులు, ప్రతినెల మాములు తీసుకుని యాజ మాన్యానికి అనుకూలంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. ఫెర్రో పరిశ్రమలలో కార్మికులు మరణిస్తే ఆయా కుటుంబాలను ఆదుకోవడం లేదన్నారు. గ్రోత్ పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కల్పించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు.